## క్లుప్తంగా

### వరాల ఆంజనేయస్వామికి పూజలు



అరటిపండ్లతో ప్రత్యేక అలకరణలో వరాల ఆంజనేయస్వామి

**మదనపల్లె సిటీ:** స్థానిక బీటీ కాలేజీ మైదానం వద్దనున్న వరాల ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి పురస్కరించుకుని స్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు. అరటిపండ్లతో చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

### అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో అయ్యప్పస్వామి

**మదనపల్లె సిటీ:** స్థానిక అయ్యప్పనగర్‌లో వెలసిన శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి హోమం, మహాభిషేకంను అర్చకులు కార్తీక్‌దీక్షిత్ చేశారు. స్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు. సాయంత్రం స్వామిని పల్లకీసేవపై ఊరేగించారు. అనంతరం ఆరాట్‌ను నిర్వహించారు. భక్తులు భజనలు చేశారు.

### వాహనాల తనిఖీ



అంగళ్లులో కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

– రూ.1.20 లక్షల నగదు స్వాధీనం

**కురబలకోట:** మండలంలోని అంగళ్లులో రూరల్ సర్కిల్ సీఐ సద్గురుడు సోమవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ కారులో రూ.1,20 లక్షలు నగదు పట్టుబడింది. బెంగళూరు నుండి కడపకు వెళుతున్న ఈ కారును తనిఖీ చేయగా ఎన్నికల నిబంధనలో భాగంగా ఎలాంటి రసీదులు లేని కారణంగా ఈ నగదును సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. తగిన ఆధారాలు చూపితే తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

### మద్యం ప్యాకెట్ల పట్టివేత

**పెద్దతిప్పసముద్రం:** మండలంలోని కమ్మచెరువు పంచాయతీ మారుగానిపల్లి చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ రవీంద్రబాబు సిబ్బందితో కలసి ఆదివారం నాకాబందీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సత్యసాయి జిల్లా తనకల్లు మండలం గంజివారిపల్లికి చెందిన కే.ఆనంద్ (25 అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుంచి 45 మద్యం ప్యాకెట్లతో బస్సులో ప్రయాణిస్తూ తనిఖీలో పట్టుబడినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపామని ఎస్ఐ పేర్కొన్నారు.

### ఘనంగా అగస్త్యేశ్వరస్వామి ఉట్ల తిరునాల

**రామసముద్రం:** మండలంలోని మూగవాడి పంచాయతీ యర్రపల్లెలో శ్రీఅగస్త్యేశ్వరస్వామికి సోమవారం ఘనంగా ఉట్ల తిరునాల నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు మంజునాథ్‌స్వామి, సందీప్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఎనుముపోతుల బండపై వెలసిన అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

### వైభవంగా విగ్రహ ప్రాణప్రతిష్ట



కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

**బి.కొత్తకోట:** స్థానిక పాళంవీధిలో సోమవారం శ్రీ సీతాలక్ష్మణ, హనుమాన్ సమేత కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. శనివారం నుంచి మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠాపనతో పాటు వివిధ కార్యక్రమాలు, హోమాలు చేశారు. కార్యక్రమానికి పట్టణ ప్రజల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- మరింత సంక్షేమం, అభివృద్ధిని అందిస్తాం
- ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్
- కాశీరావుపేట ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు
- మదనపల్లె మండలంలో ప్రారంభమైన వైఎస్సార్ సీపీ ప్రచారం



కాశీరావుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి, బి.నరేష్‌కుమార్‌రెడ్డి తదితరులు

**మదనపల్లె :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించండి. ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థినైన తనను గెలిపిస్తే... మరింత సంక్షేమం, అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ అన్నారు. ఎన్నికల ప్రచారం మొదలు పెట్టేటప్పుడు నియోజకవర్గానికి తూర్పు దిక్కున ఉన్నటువంటి సరిహద్దు గ్రామం కాశీరావుపేట ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. దానిని కొనసాగిస్తూ.. సోమవారం మదనపల్లె మండలం కొత్తవారిపల్లె పంచాయతీ కాశీరావుపేట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ నియోజకవర్గంలో తొలిసారిగా వైఎస్సార్ సీపీ ప్రచారాన్ని ప్రారంభించారు. సర్పంచ్ బోర్‌వెల్ మహేష్ ఆధ్వర్యంలో జరిగిన... కార్యక్రమానికి.. మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, ఎంపీపీ రెడ్డెమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్‌లు జింకాచలపతి, నూర్‌ఆజం, మార్కెట్‌కమిటీ చైర్మన్ తట్టిశ్రీనివాసులురెడ్డి, మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం కాశీరావుపేట, మేకలవారిపల్లె, గాజులవారిపల్లె, చిలకవారిపల్లె, అండేవారిపల్లె, పులగూరవాండ్లపల్లె, సీటీఎం కస్పాలో పర్యటించి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లిన వారు ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజాసంక్షేమమే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని, ఆ దిశగా ఆయన అనేకానేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 99శాతానికి పైగా హామీలను నెరవేర్చి చరిత్ర సృష్టించారన్నారు. మళ్లీ వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకువస్తే పథకాలు, ప్రభుత్వ సేవలు ఇంటివద్దకే వస్తాయన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే..సీఎం జగనన్నను మనమంతా కలిసి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. టీడీపీకి ఓటువేస్తే జన్మభూమి కమిటీలు మళ్లీ రాజ్యమేలుతాయని, ప్రజాధనం లూటీ అవుతుందన్నారు. ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలంటే..తప్పనిసరిగా మరోసారిఫ్యాన్ గుర్తుకు ఓటువేసి, మన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రెడ్డిరాణి, వైఎస్సార్ సీపీ యువనాయకులు బి.శశాంక్‌రెడ్డి, వెలుగుచంద్ర, సీటీఎం సర్పంచ్ ఆనందపార్థసారధి, మల్లికార్జున, రామయ్య, సుబ్రహ్మణ్యం, జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, గౌడసాని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీతోనే ఇంటింటా సంక్షేమం



కలికిరి క్రాస్ రోడ్డు ఏరియాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్

**కలికిరి:** రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీతోనే మరోసారి ఇంటింటా సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ అన్నారు. మండల కేంద్రంలోని బండలకాడపల్లి, క్రాస్ రోడ్డు ఏరియాలో ఆయన సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి నేరుగా లబ్ధి చేకూరిందన్నారు. నవరత్నాలు పథకాలతో పాటు ఇప్పుడున్న మరిన్ని సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. సీఎం జగన్ మోహన్ రెడ్డిని నేరుగా ఎదుర్కోలేని ప్రతిపక్షాలు టీడీపీ, జనసేన, బీజేపీ ఏకమయ్యారన్నారు. బీజేపీ మతతత్వ పార్టీలో టీడీపీ జతకట్టి రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలకు తీరని అన్యాయం చేసిందన్నారు. వచ్చే ఎన్నికలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఏకమై కూటమికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి లను ప్రజలు మళ్లీ గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్‌రెడ్డి, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ సతీష్ రెడ్డి, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, తస్లీమా రియాజ్, బీటీ ఆయేషాఇస్తియాక్, ఎస్టీడి హరి, ఆర్.మధుసూదన్ రెడ్డి, ఎంఐ హనీఫ్, ఎంపీటీసీ భోగేష్, ఖాదర్‌వల్లి పాల్గొన్నారు.

## వేడుకగా చంద్రశేఖరస్వామి రథోత్సవం



రథోత్సవంలో పార్వతిసమేత శ్రీచంద్రశేఖరస్వామి

**రామసముద్రం:** మండల కేంద్రంలోని దిగువపేటలో వెలసిన శ్రీచంద్రశేఖరస్వామి రథోత్సవం సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. అర్చకులు బాలస్వామి, రవీంద్రనాథ్, రాజేష్ అర్చకులు ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తేరులో ఉంచి గుడి నుంచి రథం ఊరేగింపు ప్రారంభించారు. ఆలయ అర్చకులు గ్రామ పెద్దలు స్వామివారి రథాన్ని లాగి ఓంనమశివాయ అంటు నినాదాలతో భక్తులు మొక్కలు తీర్చుకున్నారు. ఈ వేడుకలను చూడటానికి మండల ప్రజలే కాకుండ పక్కనున్న కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. బాలస్వామి కుటుంబం , మండల ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## గుంటి గంగమ్మ విగ్రహప్రతిష్ట



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**కేవీపల్లె :** మండలంలోని గ్యారంపల్లె కస్పాలో నూతనంగా నిర్మించిన శ్రీ గుంటిగంగమ్మ విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన కంభం వారి కుటుంబ సభ్యులచే నూతనంగా శ్రీ గుంటి గంగమ్మ ఆలయాన్ని నిర్మించారు. రెండు రోజుల పాటు ఆలయంలో హోమాలు, పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం వేద మంత్రాల నడుమ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, మహాకుంభాభిషేకం చేపట్టారు. భక్తులకు దర్శనభాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో కంభం వారి కుటుంబ సభ్యులు కిషోర్‌కుమార్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సిద్ధారెడ్డి, మదనమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ముళ్లపొదలు తొలగింపు



జేసీబీతో ముళ్లపొదలు తొలగిస్తున్న దృశ్యం

**ములకలచెరువు:** మండలంలోని బురకాయలకోట ముస్లిం సోదరులు ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు చేసేందుకు గత కొన్నేళ్లుగా సమస్యగా ఉండేది. దారి పొడవుగా ముళ్లపొదలు, చెట్లు పేరుకపోవడంతో అటువైపు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ముస్లిం పెద్దలు సర్పంచు వై.విజయమ్మ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సర్పంచ్ జేసీబీ సాయంతో సోమవారం ముళ్లపొదలను, చెట్లను తొలగించారు.

### రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములకు గాయాలు

**కురబలకోట:** మండలంలోని కంటేవారిపల్లె వద్ద సోమవారం టెంపో.. మోటార్ సైకిల్‌ను ఢీకొన్న ఘటనలో ఇద్దరు అన్నదమ్ములు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు..పీటీఎం మండలం రావూరివాండ్లపల్లె గ్రామం ఉప్పరోళ్లపల్లెకు చెందిన అన్నదమ్ములు ఇమ్మానుయేలు (37), రాజు (34) సొంతపనిపై మోటార్ సైకిల్‌పై మదనపల్లె మండలంలోని సీటీఎంకు వచ్చారు. తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా కంటేవారిపల్లె వద్ద వేగంగా వచ్చిన టెంపో వీరిని ఢీకొంది. అన్నదమ్ములు ఇద్దరూ గాయపడ్డారు. 108లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం తిరుపతి రుయాకు తరలించారు.

## వైభవంగా పుష్పయాగ మహోత్సవం



పుష్పయాగం నిర్వహిస్తున్న అర్చకులు

**గుర్రంకొండ:** మండలంలోని తరిగొండ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన సోమవారం ఉదయాన్నే స్వామివార్లకు తోమాల సేవ నిర్వహించారు. పవిత్ర జలాలతో స్నపన తిరుమంజనం కనులపండుగగా నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు వాహన మండపంలో తిరుచ్చి అలంకరించారు. సుదూర ప్రాంతాల నుంచి రంగురంగుల పుష్పాలను పెద్ద ఎత్తున తెప్పించి గ్రామోత్సవం నిర్వహించారు. వాటితో స్వామివారిని శోభాయమానంగా అలంకరించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పుష్పయాగం రంగరంగ వైభవంగా నిర్వహించారు. పుష్పయాగం సందర్భంగా స్వామివారికి అలంకరించిన పుష్పాలను అర్చకులు పలువురికి పంపిణీ చేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు టీటీడీ అధికారులు, అర్చకులు తెలిపారు.

## ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి



కేవీపల్లెలో కేంద్రబలగాలు, పోలీస్ అధికారుల కవాతు

**కేవీపల్లె :** సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని సీఐ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని గర్నిమిట్ట, నూతనకాల్వ, తిమ్మాపురం తదితర గ్రామాల్లో కేంద్ర సాయుధ బలకాలు, పోలీస్ సిబ్బందిచే కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగ కుండా ఓటర్లకు ప్రశాంత వాతావరణం కల్పించడానికి పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రహీముల్లా, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

### ఘనంగా గరుడోత్సవం



గరుడోత్సవంలో శ్రీగట్టు వెంకటరమణస్వామి

**రామసముద్రం:** రామసముద్రం మండలం చెంబకూరులో వెలసిన శ్రీగట్టు వెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం గరుడోత్సవం నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## అలరించిన బకాసుర వధ నాటకం



బాలయ్యగారిపల్లెలో ట్రాక్టర్‌పై భీముడి వేషధారి

**కలకడ :** మహాభారత యజ్ఞంలో భాగంగా సోమవారం నిర్వహించిన బకాసుర వధ నాటకం ప్రజలను ఆకట్టుకుంది. మండలంలోని స్థానిక శ్రీకామాక్షిసమేత సిద్ధేశ్వరస్వామి ఆలయం సమీపంలో బాలయ్యగారిపల్లె మాజీ సర్పంచ్, ధర్మకర్త రామయ్య ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు భీముడు వేషధారణతో కళాకారులు వెళ్లి భక్తి శ్రద్ధలతో భక్తులు అందించిన పిండివంటలను సేకరించారు. సాయంత్రం భారతమిట్టమీద భీముడు-బకాసురుడు చేసిన యుద్ధ ఘట్టం ఆకట్టుకుంది. అనంతరం భీముడు పంపిచిపెట్టిన ప్రసాదం కోసం భక్తులు క్యూ కట్టారు.

### వలంటీర్లు నిజమైన ప్రజాసేవకులు

**మదనపల్లె :** ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న నిజమైన ప్రజాసేవకులు వలంటీర్లని, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వలంటీర్లను స్లీపర్‌సెల్స్, జిహాదీ, టెర్రరిస్టులుగా పోల్చుతూ.. శ్రీ కాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. సేవకులను విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనమని, ఇలాంటి చవకబారు ఆరోపణలను ప్రజలు హర్షించరన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వలంటీర్లు అందించిన సేవల గురించి ప్రజలకు బాగా తెలుసన్నారు. టీడీపీ నాయకులు స్వార్థ రాజకీయాలకు, స్వప్రయోజనాల కోసం వలంటీర్లను విమర్శించడం తగదన్నారు.

## ఎన్డీఏ కూటమి దేశానికి ప్రమాదకరం

**పీలేరురూరల్ :** ఎన్డీఏ కూటమి దేశానికి ప్రమాదకరమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. సాంబశివ అన్నారు. సోమవారం పీలేరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీని ఓడించకపోతే ప్రజాస్వామ్యంలో ఇవే చివరి ఎన్నికలు అవుతాయన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాద రాజ్యాంగం అమల్లోకి తెస్తారన్నారు. ఇప్పటికే ఆర్ఎస్ఎస్ మతం పేరుతో దేశంలో చిచ్చుపెడుతోందన్నారు. నిత్యావసరాల ధరలను అమాంతంగా పెంచి పేదల నడ్డి విరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్, ఏఐటీయూసీ కార్యదర్శి నరసింహులు, శ్రీనివాసులు, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి చిరునామా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

**కేవీపల్లె :** సంక్షేమ పథకాలకు చిరునామా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని పీలేరు, కేవీపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడి అన్నారు. సోమవారం మండలంలోని గ్యారంపల్లె పంచాయతీలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం జగనన్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి చూపించారని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వందశాతం అమలు చేశారని తెలిపారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ రెడ్డెప్ప, ఎంపీటీసీ సూర్యనారాయణరెడ్డి, నాయకులు గజ్జెల శీన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, దాబా బాబు, కిషోర్‌కుమార్‌రెడ్డి, యల్లారెడ్డి, రెడ్డిశంకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, విశ్వనాథరెడ్డి, దేవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

**ములకలచెరువు:** స్థానిక మోడల్‌స్కూల్లో 2024–25 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కవిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోతరగతి ప్రవేశాలకు ఈ నెల 31వ తేదీ ఆఖరి గడువన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరానికి ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల మే 22వ తేదీ వరకు గడువు. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## గ్రామ పరిపాలనకు ఆద్యుడు సీఎం జగన్



ఎనుగొండపాళ్యెంలో ప్రచారం చేస్తున్న చింతల శివానందరెడ్డి

**వాల్మీకిపురం:** రాష్ట్రంలో తొలిసారిగా గ్రామపరిపాలనతో అధికారం ప్రజల చెంతకు చేర్చిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని చింతల సాయికృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వడ్డిపల్లెలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోరుతూ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా కేవలం టీడీపీ నాయకులే దోచుకొని పంచుకొన్నారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ప్రజలందరికి అర్హతేప్రమాణికంగా అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నిర్మల, సర్పంచ్ మునిభాస్కర్, మండల పార్టీ కన్వీనర్ నీళ్లభాస్కర్, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు,బూత్‌కమిటి కన్వీనర్ రాయుడు, నాయకులు రవి, ఆనంద, చంద్రశేఖర, రాజబాబు, చలపతి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి**

**కలకడ :** ఇంటింటికి సంక్షేమ పథకాలను అందిస్తున్న వైఎస్సార్ సీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి రాజంపేట ఎంపీగా పివి మిథున్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని గెలిపించాలని మాజీ జెడ్పీటీసీ సభ్యులు చింతల శివానందరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని ఎనుగొండపాళ్యెం పంచాయతీ ఎగురవకురవపల్లె, బద్దిరెడ్డిగారిపల్లె, గాలివీటివారిపల్లె, దిగువపాళ్యెం, గుండవాండ్లపల్లె, హరిజనవాడ, మొరంమీదపల్లె గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్‌నాయుడు, మాజీ సర్పంచ్ కుమార్‌నాయుడు, సచివాలయ కన్వీనర్ మోహన్ రాజ్, సింగల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, వాల్మీపురం కన్వీనర్ నీళ్ళ భాస్కర్, హరినాథరెడ్డి, బివిరెడ్డి, రవికుమార్, మధుసూదన్‌రెడ్డి, కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవుని మార్గంలో జీవితాలను మలచుకోండి



అంగళ్లు యవ్వనస్థుల కూడికలో డాక్టర్ ఓబేద్ జాన్ ప్రకాష్

**కురబలకోట:** యువత దురలవాట్లకు ఆకర్శితులు కాకుండా ఉజ్వల భవిష్యత్తు కోసం జీవితాలను మలచుకోవాలని మంగళగిరికి చెందిన దైవ వర్తమానికులు డాక్టర్ ఓబేద్ జాన్ ప్రకాష్ పేర్కొన్నారు. అంగళ్లులోని సీయోను ప్రార్థన మందిరంలో సోమవారం ప్రభువు నందు బలవంతులై యుండుడి అనే అంశంపై యవ్వన స్థుల కూడిక పెద్ద ఎత్తున సాగింది. ముఖ్య అతిథిగా ఆయన సందేశమిస్తూ మనిషి జీవితంలో యవ్వన కాలం కీలకమన్నారు. జీవితానికి ఉత్తమ భవితకు పునాది పడేది అప్పుడేనన్నారు. మంచితనం, పరోపకారం, సహృదయం, మానవత్వం లాంటివి అలవరచుకోవాలన్నారు. దేవునితో సహవాసం కలిగి ఉండాలన్నారు. ఇందుకు దేవుని సంఘంతో అంటుకట్టబడి సాగితే పడిపోకుండా ఉంటారన్నారు. దేవుని మార్గంలో జీవితాన్ని సార్థకత చేసుకోవాలన్నారు. దేవుడు ప్రతి ఒక్కరికీ సంతోషం, ఆనందం,ఆహ్లాదం అనే విత్తనాలు ఇస్తారన్నారు. వాటిని సరిగ్గా మొలకెత్తేలా చేసుకుంటే జీవితం పరవశం అవుతుందన్నారు. అత్యాశ లేని చోట ఆనందం, ఆరాటం లేని చోట ప్రశాంతత ఉంటుందన్నారు. ప్రధాన పాస్టర్ విక్టర వేదనాయకమ్, సహ పాస్టర్లు శ్యామ్యుయేల్, భాస్కర్, జయరాజ్ తదితరులతో పాటు వివిధ ప్రాంతాల నుండి యువతీ యువకులు పాల్గొన్నారు.

## వెలుగు పాఠశాలలో హోలీ సంబరాలు



రంగులు చూపుతున్న వెలుగు సిబ్బంది

**మదనపల్లె సిటీ:** స్థానిక అమ్మచెరువుమిట్టవద్దనున్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో సోమవారం హోలీ సంబరాలు నిర్వహించారు. చిన్నారులు,వృద్ధులు ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ జరుపుకున్నారు. వెలుగు ప్రాంగణమంతా ఎన్నో రంగులతో హోలీ పండుగ వాతావరణ నెలకొంది. రంగులు చల్లుకుంటూ మిఠాయిలు ఒకరినొకరు తినిపించుకున్నారు. వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి హోలీ పండుగ విశిష్టతను వివిరంచారు. హోలీ అంటే రంగులని, రంగులు అంటే గుణాలని, మనం ఒకరినొకరు రంగులు చల్లుకోవడం అంటే ఒక్కొక్కరిలోని మంచి గుణాలని మనం స్వీకరించడం, వ్యాపింపజేయడమన్నారు. మిఠాయిలు మధురతకు గుర్తు అని వివరించారు. వెలుగు కార్యదర్శి ఉదయమోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా హోలీ సంబరాలు**



పీలేరులో హోలీ సంబరాలు చేసుకుంటున్న యువత

**పీలేరు :** పీలేరులో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ప్రధానంగా రాజస్థాన్‌కు చెందిన కుటుంబాలు, యువకులు సోమవారం రంగులు చల్లుకుని హోలీ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ హిరణ్యకశ్యపుని చెల్లెలైన హోలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటల్లో వేసింది, అయితే విష్ణుభక్తుడైన ప్రహ్లాదుడు దైవలీలతో అపార భక్తితో ఎటువంటి గాయాలు లేకుండా బయటపడతారన్నారు. హోలికను దహనం చేస్తూ భోగిమంటలు వేయడం, రంగులు చల్లుకుని సంబరాలు జరుపుకోవడం వసంతకాలంలో ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.